**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9666556646

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం, డిసెంబర్ 7, 2025 పేజీలు: 8



## హెూమ్ గార్డ్స్ సేవలు

# అమూల్యం

- -శాంతి భద్రతల పరిరక్షణలో వారి పాత్ర వెలకట్టలేనిది
- - జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర
- - కామారెడ్డి జిల్లాలో ఘనంగా నిర్వహణ 63వ హెూమ్ గార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం
- - హెూమ్ గార్డ్స్ పరేడ్‌లో ఎస్పీ గౌరవ వందనం స్వీకరణ
- - ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 6. (ప్రజాజ్యోతి)

63వ హెూమ్ గార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూమ్ గార్డ్స్ ఆఫీసర్స్ పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గౌరవ వందనం స్వీకరించి, హెూమ్ గార్డ్స్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్‌ను పరిశీలించారు. హెూమ్ గార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, ఎస్పీ వారి సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి

-మిగతా 2లో..

## 2 వ విడత, 3 వ విడత పోలింగ్ సిబ్బంది

# ర్యాండమైజేషన్ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 6. (ప్రజాజ్యోతి)** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత, మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సమక్షంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మినీ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. మండలాల వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారుర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్ జడ్పీ సీఈవో చందర్, డీపీఓ మురళీ, డిఎల్పిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

-మిగతా 2లో..

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**బోధన్ డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి)** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నవీపేట్ మండలం అభంగపట్నం, ఎడపల్లి మండలం జానకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు.

-మిగతా 2లో..



## జీవదాన్ స్కూల్లో ఆకట్టుకున్న విద్యార్థుల

# ఫుడ్ ఫెస్టివల్

2 లో



## హోమ్ గార్డ్స్ సేవలు

# అమూల్యం





చేస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, హోమ్ గార్డ్స్ దేశ భద్రత, శాంతిభద్రతలు, అత్యవసర పరిస్థితుల్లో అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవని అన్నారు. 1946లో బొంబాయిలో ప్రారంభమై 1962 చైనా దాడుల అనంతరం దేశవ్యాప్తంగా స్వచ్ఛంద దళాలందరినీ ఒకే సంస్థగా ఏకం చేసి బలోపేతం చేసిన హోమ్ గార్డ్స్ వ్యవస్థను ప్రస్తావిస్తూ, జిల్లాలో చేపట్టిన పలు సంక్షేమ చర్యలను వివరించారు. జిల్లా ఏర్పాటు నాటినుంచి మెడికల్ గ్రాంట్లు, కరోనా సమయంలో ప్రత్యేక సహాయం, సహజ/ప్రమాద మరణాలపై ఎక్స్-గ్రేషియా, ఫ్యూనరల్ చార్జీలు, వెల్ఫేర్ గ్రాంట్లు అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 234 మంది హోమ్ గార్డ్స్ కు వులెన్ జాకెట్స్ మరియు రేన్ కోట్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు. అదేవిధంగా రోజువారీ విధి భత్యం ?921 నుండి ?1,000కు, పరేడ్ అలవెన్స్ ?100 నుండి ?200కు పెంపు జరిగినట్లు తెలిపారు. రాష్ట్రంలో మరణించిన 23 మంది హోమ్ గార్డ్స్ కుటుంబాలకు ప్రభుత్వం ?1.15 కోట్లు విడుదల చేసిందని, కామారెడ్డి జిల్లాలో ఇటీవల మరణించిన హెచ్ జి-247 జి. శ్రీనివాస్ కి 5 లక్షల రూపాయలు మంజూరై త్వరలో కుటుంబానికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

హెూం గార్డ్స్ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హెచ్డిఎఫ్సి మరియు ఆక్సిస్ బ్యాంకులతో ప్రత్యేకంగా రూపొందించిన మెడికల్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా ?33 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్, ?10,000 అవుట్‌పేషెంట్ చికిత్స, రెండు ఫుల్ బాడీ చెక్-అప్ వోచర్లు, కుటుంబ సభ్యులకు వర్తించే వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుక వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల వంటి ముఖ్య సందర్భాల్లో పని ఒత్తిడి ఉన్నప్పటికీని, హెూమ్ గార్డ్స్ అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని అభినందించారు. సాంకేతిక విధులు, సిసిటీఎన్ఎస్, రైటర్స్ పనులు, విపత్తు నిర్వహణ, వరదల్లో రక్షణ చర్యల వంటి పలు బాధ్యతల్లో హెూమ్ గార్డ్స్ ముందుండి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణలో నిరంతరం సేవలందిస్తూ పోలీస్ శాఖకు మరియు రాష్ట్రానికి గౌరవం తెస్తున్నారని ప్రశంసించారు. ఎండ, వాన, చలి నుండి రక్షణగా రేన్ కోట్స్, వులన్ జాకెట్స్, కంటి అద్దాలు పంపిణీ చేయడం సంక్షేమ చర్యల్లో భాగమని తెలిపారు.

## జిల్లా కేంద్రంలో గల ఈవీఎం గోదాం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 6. (ప్రజాజ్యోతి)**

క్వార్టర్లీ తనిఖీలో భాగంగా శనివారం ఈవీఎం గోదాం ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి నిరంతరం పనిచేసేలా చూడాలని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ వీణ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## జీవదాన్ స్కూల్లో ఆకట్టుకున్న విద్యార్థుల ఫుడ్ ఫెస్టివల్



ఎల్లారెడ్డి, డిసెంబర్-6(ప్రజా జ్యోతి)

ఆధునిక జీవనశైలిలో కనుమరుగవుతున్న పూర్వీకుల సంప్రదాయ ఆహార వైభవాన్ని నేటి యువతకు పరిచయం చేసే లక్ష్యంతో శనివారం ఎల్లారెడ్డి జీవదాన్ హై స్కూల్ విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా సహజ పదార్థాలతో తయారుచేసిన సంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. ప్రతి విద్యార్థులు వంటకంలోని పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలను సందర్శకులకు వివరంగా వివరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహేష్ మాట్లాడుతూ.. రసాయన రహిత, స్వచ్ఛమైన ఆహారం తీసుకోవడం వల్లే మన పూర్వీకులు ఆరోగ్యంగా జీవించారని గుర్తుచేశారు. యువత జంక్ ఫుడ్‌ను విస్మరించి, పోషకాహారాన్ని అలవర్చుకుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన నొక్కి చెప్పారు. విద్యార్థులే స్వయంగా రకరకాల వంటలతో పాటు చిరుతిళ్లను తయారుచేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. బాలబాలికలు బిర్యానీ కూడా తయారు చేశారు. పులిహోర, చికెన్, మటన్‌ఫ్రై, జొన్నరొట్టెలు, నువ్వుల లడ్డూలు, డబుల్‌కామీటా, మంచూరియా, తదితర వంటకాలు చేశారు. ఇలాంటి కార్యక్రమం చేపట్టడం జీవదాన్ పాఠశాల యజమాన్యానికి అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ జోబీస్, అధ్యాపకులు స్మిత, మాణిక్య ప్రభు, సతీష్, శ్రీకాంత్, నిర్మల, రాజు, భాగ్యలక్ష్మి, కిరణ్ కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 7వ బెటాలియన్ లో ఘనంగా తెలంగాణ హెూమ్ గార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాసేవలో హెూమ్ గార్డ్స్ పాత్ర అసాధారణం - కమాండెంట్

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 6 (ప్రజా జ్యోతి)**

7వ బెటాలియన్ పోలీస్ యూనిట్‌లో తెలంగాణ హెూమ్ గార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం ను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ పి. సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని హెూమ్ గార్డ్ సిబ్బంది అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని అభినందించారు. రాష్ట్ర ప్రజల రక్షణ, శాంతి భద్రతా పరిరక్షణలో హెూమ్ గార్డ్స్ సిబ్బంది చూపుతున్న సేవలు వినమ్రత, క్రమశిక్షణ, నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో, పండుగలు, ప్రజా కార్యక్రమాలు, ప్రమాదాలు, రక్షణ చర్యలు మొదలైన కీలక సందర్భాల్లో ప్రజల కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలందిస్తున్న హెూమ్ గార్డ్స్, పోలీస్ శాఖకు బలమైన తోడ్పాటును అందిస్తున్నారని కమాండెంట్ అన్నారు. 2024 – 2025 సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం హెూమ్ గార్డ్స్ సంస్థ అమలు చేసిన ప్రధాన సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక మెరుగుదలలు, సేవా సంస్కరణలు విజయాల గురించి కూడా హెూంగార్డ్స్‌కు వివరించారు. తమకు కేటాయించిన డ్యూటీలో నిర్లక్ష్యం చూపకుండా ఉద్యోగాన్ని చక్కగా నిర్వర్తించాలని, ఇచ్చినటువంటి సంక్షేమాన్ని చక్కగా వినియోగించుకొని, కష్ట సమయాల్లో ఒకరికొకరు సహాయపడుతూ, ఆరోగ్యంగా కలిసిమెలిసి ఉండాలని చెప్పడం జరిగింది. భవిష్యత్తులో కూడా తమ నైపుణ్యం పెంపొందించుకొని మరింత ప్రజాసేవలో ముందుండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వారి యొక్క అంకితభావం సేవను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలను, జ్ఞాపికను బహుకరించి అభినందించారు శనివారం వారితో కలిసి అల్పాహారం, భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా అడిషనల్ కమాండెం సిహెచ్.సాంబశివరావు గారు అసిస్టెంట్ కమాండెంట్ కె.పి. శరత్ కుమార్ గారు మరియు రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నవనీత్, త్రిముక్, మారుతి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల సంఖ్య, సర్పంచ్,వార్డు అభ్యర్థుల వివరాలను సేకరించారు. ఏకగ్రీవంగా ఎంపికైన స్థానాలు మినహా మిగిలిన స్థానాలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ స్టేషన్లలో ఉన్న మౌలిక వసతులను పరిశీలించిన కలెక్టర్, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలింగ్ ముగిసిన తర్వాత లెక్కింపు ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించి ఫలితాలను ఖచ్చితంగా ప్రకటించాలని సూచించారు. ఉప సర్పంచ్ ఎన్నికల్లో కోరంను సరిచూసుకుని నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జానకంపేట్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ సిబ్బంది ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న విధానాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకోవడానికి అనుకూల వాతావరణం కల్పించాలని సూచించారు.

**రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ.**

ఎడపల్లి మండలం నెహ్రూ నగర్‌లోని రేషన్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సన్న బియ్యం సజావుగా పంపిణీ అవుతున్నదీ, కుటుంబ సభ్యుల సంఖ్యను అనుసరించి నిల్వలు కేటాయించారో లేవో పరిశీలించారు. ఇప్పటి వరకు పంపిణీ చేసిన బియ్యం, ఇంకా పంపిణీ చేయాల్సిన పరిమాణంపై వివరాలు సేకరించారు. బియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చూడాలని రేషన్ డీలర్‌కు కలెక్టర్ సూచించారు. ఆయన వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



# బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు.

**బాన్సువాడ ఆర్ సి, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)**
బీర్కూర్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామ ప్రజలు, సంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి ఆయనకు పూలమాలలు వేశారు. కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు యన్. బాల్ రాజ్ మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ ఈ దేశ ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడారు. వివక్షత లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించాలనే మహోన్నత సంకల్పంతో రాజ్యాంగాన్ని రచించి, సమానత్వానికి మార్గం చూపిన మహానుభావుడు అంబేద్కర్. ఆయన ఆశయాలను మనం ఆచరణలో పెట్టాలి" అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వారాజ్ పటేల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఆరిఫ్, అంబేద్కర్ సంఘం నాయకులు కోరిమె రఘు, బ్రమ్మయ్య, బీర్కూర్ అంబేద్కర్ సంఘ నాయకులు మేడే శ్రీకాంత్, గైని శివ, మెంటే మధు, సంగెమ్ శివ, గైని చింటూ, గైని క్యాకయ్యా, ముద లక్ష్మణ్,



ఎసమ్మ చింటూ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల పాల్గొనడం ద్వారా ఈ వర్ధంతి వేడుకలు మరింత శోభాయమానంగా జరిగాయి.

# టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**- ప్రతి ఒక్కరికి ఓటు హక్కును ప్రసాదించిన వ్యక్తి**

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 6. (ప్రజాజ్యోతి)**
ప్రతి ఒక్కరికి ప్రతి పనిలో భాగస్వామ్యం ఉండాలని ఉద్దేశంతో గత రోజుల్లో కొందరికే పరిమితమైన ఓటు హక్కును అందరికీ పరిమితం చేసిన మహోన్నత వ్యక్తి భారత రత్న డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ అని టి డబ్ల్యూ జేఎఫ్ నాయకులు అన్నారు. శనివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందుగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత సంఘ సంస్కర్త అని, రాజ్యాంగ నిర్మాత గా, భారత రాజ్యాంగ ప్రధాన శిల్పిగా ఆయన ప్రసిద్ధి చెందారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఆయన స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. సంఘంలో ప్రతి ఒక్కరికి గౌరవం దక్కాలనే నినాదంతో అంటరానితనం, కుల నిర్మూలన కోసం విశేష కృషి చేశాడన్నారు. అణగారిన వర్గాల న్యాయం, సమానత్వం, గౌరవం కోసం పోరాడారని, మహిళల సాధికారతకు, కార్మికుల హక్కుల కోసం కృషి చేశారన్నారు. కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి వంటి అనేక ఉన్నత డాక్టరేట్ పట్టాలను పొందారన్నారు. ఆయన పుట్టినరోజు ఏప్రిల్ 14 ప్రభుత్వం అధికారికంగా



అంబేద్కర్ జయంతి గా సమానత్వ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యులు చీర్లవంచ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాకూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను తిరగరాయనున్న బాలగోని రాజా గౌడ్

- గాడి తప్పిన సొసైటీని గాడిలో పెట్టాడు
- సొసైటీలోని 30 లక్షల బకాయిల చెల్లింపు
- రైతుల బాగు కోసం గ్రామంలో ఒక గోదాం, ఇస్సన్నపల్లిలో మరొక గోదాం నిర్మాణం
- ఒక బ్యాంకు నిర్మాణం
- రైతు బాధ తెలిసిన వాడిగా రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేశాడు

**భిక్కనూరు, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)**



భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ బాలగోని రాజాగౌడ్ గ్రామ అభివృద్ధి ఆశయంగా, ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రస్తుతం జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో బాలగోని రాజాగౌడ్ కత్తెర గుర్తుతో ప్రజా ఆశీర్వాదంతో ప్రచారంలో జోరుగా సాగిపోతున్నాడు.

**ప్రజల మన్ననలు పొందేలా అభివృద్ధి**

గ్రామ అభివృద్ధి అంటే ఏ ఒక్క పార్టీలో, ఏ ఒక్క వ్యక్తితో కాదు. ఒక్కసారి గెలుపును అందిస్తే తరాలకు సరిపడా అభివృద్ధిని చేసి చూపిస్తానని, గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా చేసే వరకు విశ్రమించనున్నాడు.

**రైతులకు వెన్నుల నిలుస్తా**

మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన వ్యక్తిగా మీకందరికి సుపరిచితుని.రైతు హక్కులను, రైతు బాధలను సొసైటీ చైర్మన్ గా చూశాను. ఒక్క అవకాశం ఇస్తే రైతు సమస్యల పరిష్కారానికై కృషిచేసి పెద్ద మల్లారెడ్డి గ్రామ చరిత్ర ను తిరగరాయాలన్న కసితో ఉన్న నన్ను గ్రామస్తులు ప్రేమతో ఆశీర్వదించి విజయపట్టం కడతారని ఆశిస్తున్నాను.

**చేయబోయే అభివృద్ధి పనులు**

గ్రామస్తుల ఆశీర్వాదంతో సర్పంచి అయిన తదుపరి ప్రారంభించే అభివృద్ధి పనుల వివరాలు

1 గ్రంథాలయ ఏర్పాటు
2 సాగునీటి తాగునీటి సమస్యల నిర్మూలన
3 వీధి దీపాల పునరుద్ధీకరణ
4 చెరువు కట్ట పైన విద్యుత్ దీపాల ఆధునికరణ
5 స్మశాన వాటికకు శాశ్వత రోడ్డు
6 డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి రోడ్ల మరమ్మత్తులు చేపడతానని గ్రామ

ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామస్తులకు తన ఏజెండాను తెలుపుతూ... అధిక సంఖ్యలో కార్యకర్తలు మరియు ప్రజల మన్ననలతో గెలుపు దిశగా దూసుకుపోతున్నాడు.

## కామారెడ్డి జిల్లాలో ఎక్సైజ్ అధికారులు కల్లు దుకాణాల్లో శాంపిల్ సేకరణ వెంటనే నిలిపివేయాలి

**- జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు రంగోళ్ల మురళి గౌడ్ డిమాండ్**

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 6. (ప్రజాజ్యోతి)**



కామారెడ్డి జిల్లాలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కల్లు దుకాణాల్లో శాంపిళ్ల సేకరణ కార్యక్రమాన్ని తక్షణం నిలిపి వేయాలని జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు రంగోళ్ల మురళి గౌడ్ డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉండే గౌడ కులస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కల్లు దుకాణాలలోకి అధికారులు వచ్చి కల్లు సీసాలు (శాంపిళ్లు) సేకరిస్తు దుకాణా దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కల్లు సీసాలశాంపిల్ల సేకరణ పేరుతో దుకాణాలపై దాడులు చేస్తే పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఆబ్కారీ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలన్నారు.జై గౌడ ఉద్యమం ఎప్పటికీ రాజీ పడదని, అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడానికి సిద్ధమని రంగోళ్ల మురళి గౌడ్ హెచ్చరించారు.

## ఎన్నికల్లో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**బాన్సువాడ డిఎస్పీ**



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)**
ఎన్నికల్లో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ విట్టల్ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామాన్ని డీఎస్పీ విట్టల్ రెడ్డి, సీఐ తిరుపతయ్య, ఎస్ఐ మహేందర్ శనివారం సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లపై ఆరా తీశారు. గ్రామంలో శాంతిభద్రతల పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రజలు నిర్భయంతరంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## భర్త ఆశయ సాధనకై సర్పంచి బరిలో

**భిక్కనూరు, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)**



భిక్కనూరు మండలం ర్యగట్లపల్లి గ్రామానికి చెందిన నాగన్న గారి లక్ష్మి కత్తెర గుర్తుతో సర్పంచ్ బరిలో ఉంది. ఈమె భర్త నాగన్న గారి నరేందర్ రెడ్డి 1989 నుండి నేటి వరకు కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో కొనసాగుతూనే ఉన్నాడు. పలు అభివృద్ధి పనులను చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషిచేసిన అనుభవంతో, ఆయన సతీమణి లక్ష్మిని సర్పంచి అభ్యర్థిగా నిలబెట్టి ఇంటింటిప్రచారం చేస్తూ, గ్రామంలో ఎంతోమంది సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ ఇంకా వెనుకబడిన గ్రామంగానే ఉంది.కాబట్టి ఈసారి గెలుపును అందిస్తే గ్రామ రూపురేఖలు మారుస్తామని అంది. గెలుపు సాధించగానే గ్రామ అభివృద్ధి రూపురేఖలు మారుస్తానని తెలిపింది. ముఖ్యంగా ఎంతో కాలంగా శిథిలమైపోయి ఉన్న బసవేశ్వర ఆలయ పునర్నిర్మాణ తో విజయ కేతన ఎగరవేస్తాం అంది.

# అభివృద్ధి అంటే జంగంపల్లి: మాడుగుల నర్సింలు యాదవ్

- ఎంపీటీసీగా మొదలైన రాజకీయ ప్రస్థానం
- సర్పంచిగా గ్రామానికి సేవలను అందించిన అనుభవం
- ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అంకితభావంతో పూర్తి
- గతంలో నాలుగు కోట్లతో చెరువు ఆధునీకరణ తో పాటు మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు
- పల్లె దావఖానకు స్థలం కేటాయింపు
- రైతు వేదిక ఏర్పాటుకై ఎనలేని కృషి
- ఇంత అభివృద్ధి చేసిన ఇంకా ఏదో చేయాలనే తపన
- మిగిలిన అభివృద్ధిని సతీమణి మాడుగుల శోభతో పూర్తి చేయాలని సంకల్పం



**భిక్కనూరు డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన మడుగుల శోభ నరసింహులు యాదవ్ ప్రస్తుతం జరగనున్న సర్పంచి ఎన్నికలలో బ్యాట్ గుర్తుతో వినూత్నమైన రీతిలో ప్రజల మన్ననలు పొందుతూ.. గతంలో చేసిన అభివృద్ధి పనులను గురించి వివరిస్తూ, చేయబోయే పనులను గురించి హామీలను ఇస్తూ ప్రచారంలో కొత్త వ్యూహాలతో సాగిపోతున్నారు.

మిగిలిన అభివృద్ధిలో తాను భాగమై శోభ నర్సింలు యాదవ్ మాట్లాడుతూ..

జంగంపల్లి గ్రామం జాతీయ రహదారి 44 ఆనుకొని ఉన్న పెద్ద గ్రామం అందరికీ తెలుసు, మాజీ సర్పంచిగా నరసింహులు యాదవ్ చేసిన సేవలు గ్రామస్తులు మరిచిపోరు. గ్రామానికి ఇన్ని సంవత్సరాలు సేవ చేసిన ఇంకా చేయాల్సిన అభివృద్ధి ఉంది ఎంతో ఉంది అన్న తపనతో నన్ను సర్పంచ్ అభ్యర్థిగా బ్యాట్ గుర్తుతో మీ ముందుకు తీసుకువచ్చాడు.

**చేసే అభివృద్ధి పనులు**

- ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి నిర్మాణానికి సహకారం
- అకాల మరణంతో మరణించిన వారికి ఆర్థిక సహాయం
- గ్రామ డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దీకరణ, మురికి కాలువలు లేని వాడలలో కాలువల నిర్మాణం
- అర్హులైన వారందరికీ కొత్త పింఛన్ల అమలు
- రైతుల కొరకు ప్రత్యేకమైన బీమా సౌకర్యం కల్పిస్తామని ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆమె తెలిపారు. అధికారం కోసం కాదు అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ బరిలో ఉన్నానని, ఇంకా ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించాలనే తపనతో గ్రామస్తుల ఆశీర్వాదంతో గెలుపు తధ్యమన్న ధీమా వ్యక్తం చేసింది.

# అవినీతి నిర్మూలనకు నేను ముందుంటా

## ఒక్క అవకాశం ఇవ్వండి"
## సర్పంచ్ అభ్యర్థి మెత్తల అనిల్ పటేల్

**రాజంపేట డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి)**

రాజంపేట సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన మెత్తల అనిల్ పటేల్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామంలోని మహిళలు, యువత, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొంటున్న ప్రచారం ఉత్సాహభరితంగా సాగుతోంది. ప్రచారంలో భాగంగా మాట్లాడిన అనిల్ పటేల్రాజంపేట గ్రామ అభివృద్ధికి తాను సమర్పితుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధి, విద్య, ఆరోగ్యం, క్రీడలు, సంక్షేమ పథకాలుగ్రామ ప్రగతికి అవసరమైన ప్రతి రంగంలో సమాన ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. "మన రాజంపేట గ్రామంలోని ప్రభుత్వ భూములు, దేవాలయ భూములుకొంతమంది సీనియర్ నాయకుల కబ్జాలకు గురయ్యాయి. గ్రామంలోని ఏ అవినీతి జరిగినా, దాన్ని ప్రజల ఎదుట గ్రామసభలో నిలదీసి నిజాలను బయటపెడతా. బీద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హక్కులు తిరిగి అందేలా నా వంతు కృషి చేస్తా" అని ధైర్యంగా ప్రకటించారు. ఎవరైనా పార్టీ నాయకుడి తొత్తుగా పనిచేయనని స్పష్టం చేసిన ఆయను

"నేను ఏ పార్టీ బానిసను కాదు. నేను మీలో ఒకడిని%ొ% మీ తమ్ముడిని, మీ కొడుకున్ని. మీ కోసం, మన గ్రామం కోసం ముందుకు వచ్చాను. ఒక అవకాశం ఇవ్వండి, రాజంపేటను అవినీతి రహిత గ్రామంగా మారుస్తా" అని ప్రజలను కోరారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ

"యువత మేలుకోండి%ొ% ఇక మనకు అవినీతి నాయకుల పాలన వద్దు. బానిస బతుకులు చాలిచ్చారు. మన గ్రామ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మార్పు కోసం ముందుకు రండి%ొ% నేను మీ కోసం ఉన్నాను" అని పిలుపునిచ్చారు. చివరిగా అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తిగా రాజంపేట అభివృద్ధికి, అవినీతి నిర్మూలనకు 'ఉంగరం' గుర్తుకు మీ విలువైన ఓటు వేయండి" అని అభ్యర్థించారు. ప్రచారంలో మహిళలు, యువత, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అనిల్‌కు తమ మద్దతు వెల్లువెత్తించారు.



# అంబేద్కర్ సేవలు దేశానికి ఎనలేనివి

**ఎల్లారెడ్డి, డిసెంబర్ -6 (ప్రజా జ్యోతి)**

భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళర్పించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బబ్లు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలు దేశానికి ఎనలేనివి అన్నారు. దేశాల్లో భారతదేశ రాజ్యాంగానికి అధిక ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించడానికి రాజ్యాంగంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టారన్నారు. బాబాసాహెబ్ అంబెద్కర్ ఒక దళిత జాతికి చెందిన వ్యక్తి కాదు దేశంలో ఉన్న అన్ని కులాల,మతాల ప్రజలకు మేలు చేసి హక్కులు కల్పించి ఈ దేశంలో బహుజనుల బ్రతుకులకు బాటలు వేసిన వ్యకి, రాజకీయ పదవులు,ఉద్యోగలు అందరికి సమానంగా హక్కులు కల్పించిందన్నారు. కార్యక్రమంలో అంబెడ్కర్ సంఘం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి బిట్ల సురేందర్,డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా,కోశాధికారి సాయిబాబా,పట్టణ ప్రధాన కార్యదర్శి కుసులకంటి సాయిలు,రాజు మైనార్టీ నాయకులు రాజాక్, నాయకులు కంతి పద్మారావు, శివనంది,సామేల్,ఆగయ్య,చిరంజీవి, గౌతమ్, దత్తు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# రాజంపేట అభివృద్ధికి నేను సిద్ధం

## -పార్టీ మార్చిన వారిని నమ్మవద్దు
## -సర్పంచ్ అభ్యర్థి దుబ్బని శ్రీకాంత్




**రాజంపేట డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)** రాజంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ తరఫున ముందుకు వచ్చిన యువ నాయకుడు దుబ్బని శ్రీకాంత్ గ్రామ ప్రజల్లో మంచి ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. గత ఎన్నికల్లో టీఆర్ఎటస్ తరఫున పోటీ చేసి తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ, పార్టీ పట్ల నిబద్ధత కోల్పోకుండా గత ఐదేళు ్లగా ఒకే పార్టీకి కట్టుబడి పనిచేస్తున్నానని చెప్పారు. "ఎన్నికల్లో ఓటమి వచ్చినా, నేను వెనక్కి తగ్గలేదు. నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ సైనికుడిగా గ్రామ ప్రజల మధ్యే ఉంటూ సేవ చేస్తున్నాను. ఇప్పుడు సర్పంచ్ బరిలోకి దిగిన నేనురాజంపేట అభివృద్ధి కోసం మరింత బాధ్యతతో, మరింత సమర్పణతో పనిచేస్తా" అని శ్రీకాంత్ తెలిపారు. గ్రామంలో పూటకు ఒక పార్టీ, మరో పూటకు మరో పార్టీ మారే నాయకులను ప్రజలు నమ్మవద్దని సూచించిన ఆయను "గ్రామం కోసం పనిచేయాలంటే నిలకడ కావాలి%ొ% పదే పదే పార్టీలు మార్చేవారిని ఎలా నమ్మగలం?" అని ప్రశ్నించారు. రాజంపేట గ్రామంలోనే స్థిర నివాసమై ఉండే తాను, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని, కామారెడ్డి నుండి దూరంగా కూర్చొని చేసే పాలన గ్రామానికి ఎప్పుడూ ఉపయోగపడదని స్పష్టం చేశారు. "మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆశీర్వాదం, యువత మద్దతు, ప్రజల నమ్మకం ౖ ఇవే నా బలం. రాజంపేటకు కావాల్సింది పారదర్శక పాలన, సమాన అభివృద్ధి, యువత భాగస్వామ్యం. ఈ లక్ష్యాలతోనే ముందుకొస్తున్నాను" అని వివరించారు. "ఒక్క అవకాశం ఇస్తే రాజంపేటను కొత్త దిశగా తీసుకెళ్లి చూపిస్తా. నా అభివృద్ధి సంకల్పానికి మద్దతుగా 'టూత్‌పేస్ట్' గుర్తుపై మీ విలువైన ఓటు వేయండి" అని ఓటర్లను అభ్యర్థించారు.

# తిమ్మాపూర్ లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**ఎల్లారెడ్డి, డిసెంబర్-6(ప్రజా జ్యోతి)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఎల్లారెడ్డి మండలంలో తిమ్మాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వివిధ గ్రామల్లో ఆయన విగ్రహాలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాల మహానాడు నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు రత్నయ్య మాట్లాడుతూ భారతదేశంలో నేడు ప్రజాస్వామ్య పరిపాలన కోనసాగుతుందంటే దానికి బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని ఈసందర్భంగా వ్యాఖానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి సతీష్ కుమార్, సభ్యులు శాంతయ్య, బబులు, దిన్ను, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ వర్ధంతి...

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 6. (ప్రజాజ్యోతి)**

భారత రాజ్యాంగ నిర్మాత, అపార విజ్ఞాన సంపన్నుడు, దీనజన ఉద్ధారకుడు, పోరాటమే జీవితంగా మార్చుకున్న త్యాగశీలి, భారతరత్న డా. బాబాసాహెబ్ భీం రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలోని వాసవి పాఠశాల వద్ద ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి పూల మాల వేసి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శనివారం నివాళులు అర్పించారు. ఆయన అడుగుజాడల్లో నేటి యువత నిలిచే అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఆ మహనీయుడు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఎన్నికల కోసం అధికారులను

# సమన్వయం చేస్తున్న ఎంపీడీవో

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 6**

బీబీపేట మండల కేంద్రంలో శనివారం రోజున ఎన్నికలు జరిగే రోజు నాడు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత పై మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ వివిధ శాఖల అధికారులతో చర్చ జరపడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ

బీబీపేట మండలంలోని 11 గ్రామపంచాయతీలకు గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ విధానాలను ఎన్నికల అధికారులతో కలిసి ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్ ఆయా గ్రామాల ఐకెపి సిబ్బందికి పంచాయతీ సెక్రెటరీ ఇతర శాఖల సిబ్బందికి పలు సూచనలు ఎన్నికల నియమాలు నిబంధనలను వివరిస్తూ ఎన్నికల ప్రక్రియలో అధికారుల యొక్క పాత్ర ఓటు హక్కు వినియోగించుకునే ప్రతి ఒక్కరి పట్ల అధికారులు ఏ విధంగా వారికి సహకరించాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అధికారులు ప్రతి గ్రామంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి నియమ నిబంధనలు పాటించాలి. ఓటును వినియోగించుకునే పౌరులకు కావలసిన అవసరాలను కల్పిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు సిబ్బంది చేయవలసిన విధి నిర్వహణలపై ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్ అధికారులను సమన్వయం చేస్తూ పలు రకాల సూచనలు చేశారు. పోలింగ్ ప్రారంభమైన నుండి ముగించే వరకు పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది చేయవలసిన కర్తవ్యం విధులను పోలింగ్ లో పాల్గొన్న ప్రతి ఒక్క అధికారులను సమన్వయం చేస్తూ పలు రకాల సూచనలు చేశారు.



అదే రోజు ఓట్ల లెక్కింపు ఉన్నందున అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల వద్ద వారికి ఉండవలసిన నియమ నిబంధనల ప్రకారం మెదలాలని . ఓట్ల లెక్కింపు జరుగుతున్న సమయంలో అభ్యర్థులకు వివరాలు తెలియజేస్తూ లెక్కింపు అధికారులు చేసి చూస్తారని మెజార్టీ గా గెలుపొందిన వారికి గెలుపు పత్రాలను అందించే బాధ్యత ఎన్నికల అధికారికి ఉంటుందని ఎంపీడీవో పూర్ణచంద్ర ఉదయ్ కుమార్ వివరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్ర కుమార్, మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, ఎంపీ ఓ అబ్బ గౌడ్, ఎస్సై కొండ విజయ్ మరియు మండలంలోని వివిధ గ్రామాల సెక్రటరీలు ఐకెపి సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది ఆశ వర్కర్లు మరియు వైద్య సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ తలరాత మార్చేది యువతే

- గ్రామ భవితకు నిర్దేశకులు యువతే
- గెలిస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా
- ఓడితే గ్రామాభివృద్ధికి పోరాడుతా

**భిక్కనూరు, డిసెంబర్ 6(ప్రజాజ్యోతి)**



భిక్కనూరు మండలం గుర్జాకుంట గ్రామానికి చెందిన సామ సంతోష్ రెడ్డి జరగనున్న సర్పంచి ఎన్నికల బరిలో బ్యాటు గుర్తుతో పోటీలో ఉన్నాడు. అనుభవంతో కాదు ఆశయ సాధన కొరకై పోటీ చేస్తున్నానని, అనుభవం ఉంటే ఆచరణ మాత్రమే సాధ్యపడుతుందని, అదే విద్యావంతుడు పోటీ చేస్తే వినూత్న రీతిలో అభివృద్ధికి శ్రీకారం చుడతానని, అందులో భాగంగా గురజకుంట గ్రామం నుండి సిద్ధరామేశ్వర ఆలయం వరకు లైటింగ్ చేపిస్తామని, గ్రామ పైభాగాన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడతానని, శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు మరమ్మతులు చేయిపిస్తానని, ప్రాథమిక పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేస్తానని అన్నాడు. గ్రామంలోని రైతులు చాలా సంవత్సరాలుగా అసైన్డ్ భూముల సమస్యలతో సతమతమవుతున్నారు. అసైన్మెంట్ భూములను ఎమ్మార్వో నుంచి పాసుబుక్కులను అందించడమే తన ప్రథమ ధ్యేయమని ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామస్తులకు హామీ ఇచ్చాడు.

## పోస్టల్ బ్యాలెట్ ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

- నేటి నుంచి ఎంపీడీఓ కార్యాలయంలో అందుబాటులో పోస్టల్ బ్యాలెట్ పత్రాలు
-ఎంపీడీఓ తాహెరా బేగం

**ఎల్లారెడ్డి, డిసెంబర్ 6,(ప్రజా జ్యోతి)**



ఎల్లారెడ్డి మండలంలో ఈనెల 14న రెండో విడతలో జరుగనున్న 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఎంపీడీఓ తాహెరా బేగం తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె విలేఖరులతో మాట్లాడుతూ...ఈ నెల 14న ఆదివారం 31 గ్రామపంచాయతీల సర్పంచ్ స్థానాలకు, 246 వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నుంచి పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. స్థానిక ఉద్యోగులు వేరే మండలంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగిం చుకోవాలని, ఇందుకోసం పోస్టల్ బ్యాలెట్ పత్రాలను తీసుకు వెళ్ళి నిర్ధారిత తేదీలో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని తెలిపారు.

# ఆదరించండి అవకాశం కల్పించండి

## సర్పంచ్ అభ్యర్థి పడిగల శ్రీనివాస్

**రామారెడ్డి డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పడిగల శ్రీనివాస్ తనకు ఫూట్ బాల్ గుర్తు ఈ యొక్క గుర్తుకు ప్రజలందరూ ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాను సర్పంచిగా గెలుపొందిన వెను వెంటనే ప్రజల కొరకు ప్రజా సంక్షేమం కొరకు అహర్నిశలు సమయాన్ని కేటాయించి అభివృద్ధికి మరో పేరు అనే పదానికి ప్రగతి చక్రంల పనిచేయడానికి ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించగలరని కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న పనులు, పూర్తిస్థాయి లైబ్రరీ, క్రీడాకారులకు అన్ని వసతులతో కూడిన గ్రౌండ్, విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తాను, పాఠశాలలకు నూతన తరగతులు నిర్మించడం, బడి పిల్లలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ ఆసుపత్రి బాగు కొరకు నిధులు సమకూర్చడం, 30 పడకల ఆసుపత్రిగా గుర్తింపు కొరకు పాటుపడతాను, 24 గంటలు వైద్యం, బాధితులకు అంబులెన్స్ సౌకర్యం కల్పించడం, వృద్ధులు, వికలాంగులు, అర్హతలు కలిగిన వారికి నూతన పించన్లను మంజూరు చేయించడం, గ్రామంలో పలుచోట్ల వృద్ధుల కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేయడం, సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించడం, ఉపాధి కల్పనకు పాటుపడడం, వ్యవసాయ రంగానికి కృషి చేయడం, అదేవిధంగా నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించడానికి సహాయ సహకారాలు అందించడం, గ్రామంలోని ప్రధాన దేవాలయాలు ఉమ్మడి సీతారామచంద్ర రాజరాజేశ్వర ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాను, సురక్షితమైన త్రాగునీరు అందించడం, మండల కేంద్రంలో నేషనలైజ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం, శిథిలా అవస్థలో ఉన్న పాఠశాల భవనాలను తొలగించి నూతన భవనాలను నిర్మించడం, ప్రభుత్వ అనుబంధ సంస్థలకు పక్కా భవనాలను నిర్మించడం, బస్టాండ్ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం, యువతకు ఉపాధి కల్పన కల్పించడం, మన గ్రామానికి బతుకుదెరువు కొరకు వచ్చే సంచార జాతులకు వసతి



కల్పించడం, అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను కేటాయించడానికి సహకరిస్తాను, మీ సమస్యలే నా సమస్యలుగా భావించి ప్రతిక్షణం మీకోసం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి తక్షణమే సమస్యను పరిష్కరించడం, శిథిలావస్థలో ఉన్న కచీర్ భవనాన్ని నూతనంగా తీర్చిదిద్దడం, గ్రామంలోని గ్రామదేవతల ఆలయాల పునరుద్ధరణ, కొరకు పాటుపడతాను ఇంకా మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకురావడానికి మీ అమూల్యమైన ఓటును ఫుట్ బాల్ సీరియల్ నెంబర్ 4 బ్యాలెట్ పై మీ అమూల్యమైన ఓటును వేసి గ్రామాభివృద్ధికి కృషి చేయడానికి సర్పంచిగా గెలిపించాలని కోరడం జరిగింది.

## అహర్నిశలు అలుపెరుగని ప్రజా నాయకుడు

## సర్పంచ్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ ఎంబీఏ

**రామారెడ్డి డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి ప్రవీణ్ ఎన్నికల గుర్తు సీరియల్ నెంబర్ 5 లేడీస్ పర్స్ గుర్తు కేటాయించడం జరిగింది. కావున ప్రజలందరూ యువ నాయకుడిని ఆశీర్వదించి పెద్ద మనసుతో దీవించి సర్పంచ్ గా మీ యొక్క అమూల్యమైన ఓటును వేసి గ్రామాభివృద్ధికి కృషి చేయడానికి ముందుకు వచ్చిన బండి ప్రవీణ్ ని అధిక మెజార్టీతో గెలిపించలని, అభివృద్ధికి అహర్నిశలు తోడ్పడే విధంగా కృషి చేసేందుకు శాయశక్తుల, కృషి చేసేందుకు తన వంతు బాధ్యతగా ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రచారాన్ని ముమ్మరంగా ప్రజలకు తమ గుర్తులు తెలియజేసేందుకు భారీ ఎత్తున ర్యాలీగా ఇంటింటికి ప్రచారాన్ని కొనసాగిస్తూ అభివృద్ధికి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ అక్క చెల్లెలు అన్న తమ్ముళ్లు అనే తేడా లేకుండా ముఖ్యంగా కులమతాలకు అతీతంగా గ్రామాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో గ్రామాభివృద్ధికి తోడ్పడతానని ప్రచారంలో తెలపడం జరిగింది. అదేవిధంగా గ్రామ సమస్యలకు హెల్ప్ లైన్, ప్రతి వార్డులో ఫిర్యాదు బాక్స్ తో పాటు ప్రతి 15 రోజులకు ఒకసారి వాటిని పరిశీలించడం సమస్యను తక్షణమే అక్కడికక్కడే పరిశీలించే దిశగా సర్వత్ర కృషి చేస్తానని, అధికారం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం ముందుకొచ్చిన యువకుడిగా హక్కున చేర్చుకొని ఆదరించి మీ అమూల్యమైన ఓటు లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కోరారు.





## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**సదాశివనగర్ డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతిని పురస్కరించుకొని యువజన సంఘం మరియు బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిరహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ రాజు మహారాజు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని సాంస్కృతిక ధర్మాన్ని తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# జువ్వడి గ్రామంలో సోలార్ ప్లాంట్ నిర్మాణానికి క్షేత్ర పర్యటన

### గ్రామీణ శక్తి స్వావలంబనకు దోహదం కానున్న ప్రాజెక్ట్

**గాంధారి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి)**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో గాంధారి మండల సమాఖ్య సమన్వయంతో జువ్వడి గ్రామంలో ప్రతిపాదిత సోలార్ ప్లాంట్ నిర్మాణానికి శనివారం క్షేత్ర స్థాయిలో పర్యటన నిర్వహించారు. ప్రాజెక్ట్ అమలులో కీలకమైన భౌగోళిక పరిస్థితులు, భూమి లభ్యత, భూమి స్థాయి, విద్యుత్ కనెక్షన్ల సాధ్యత, రహదారి ప్రాప్యత, నీటి పారుదల వ్యవస్థపై అధికారులు సమగ్రంగా పరిశీలించారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో శక్తి స్వావలంబన పెరగడం, వ్యవసాయానికి స్థిరమైన విద్యుత్ అందుబాటు, సూక్ష్మ%-%చిన్న పరిశ్రమలకు మద్దతు అందించడం వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయని అధికారులు వెల్లడించారు. ప్రాజెక్ట్ వల్ల ఏర్పడే పర్యావరణ, సామాజిక ప్రభావాలపై కూడా ప్రత్యేక సమీక్ష చేపట్టారు.పర్యటనలో డీఆర్డీఓ కామారెడ్డి ు సురేందర్, అదనపు డీఆర్డీఓ ు విజయలక్ష్మి, సోలార్ రెడ్కో జిల్లా మేనేజర్ ు రమణ, జిల్లా అసిస్టెంట్ మేనేజర్ ు జగదీష్, టీఎస్ఎన్పీడీసీఎల్ ఏఈ ు లక్ష్మన్, డిప్యూటీ తహసీల్దార్ ు లక్ష్మణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ు ప్రదీప్, ఏపీఎం ు ప్రసన్న కుమార్, ఎస్విఇపీ ఏపీఎం ు రాజేందర్, మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.తదుపరి గ్రామ



పెద్దలు, మండల సమాఖ్య సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి సోలార్ ప్లాంట్ నిర్మాణం ద్వారా లభించే ప్రయోజనాలు, ఉపాధి అవకాశాలు, గ్రామాభివృద్ధిపై దాని ప్రభావం వంటి అంశాలను అధికారులు వివరించారు. గ్రామ ప్రజల సూచనలు, అభిప్రాయాలను కూడా నమోదు చేశారు.జువ్వడి గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో మండలంలో పునరుత్పాదక శక్తి రంగం మరింత బలపడతుందని, భవిష్యత్‌లో శక్తి ఆదా మరియు స్థిరమైన అభివృద్ధి దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

# సాయి ఈశ్వర్ చారి త్యాగం వృధా కాదు..!

### - సాయి ఈశ్వర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 6. (ప్రజాజ్యోతి)**

బీసీ ఉద్యమం కోసం సాయి ఈశ్వర్ చారి అసువులు బాసారని ఆయన త్యాగం వృధా కాకూడదని కామారెడ్డి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ తహర్ ,టౌన్ ప్రెసిడెంట్ మామిళ్ల సిద్ధరాములు అన్నారు. శనివారం ఈశ్వర చారి మృతికి సంతాపం తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి నిజాంసాగర్ చౌరస్తా వద్ద నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కి శ్రీకాంతాచారి బలిదానం ఉద్యమ స్ఫూర్తిని నింపి స్వరాజ్య స్థాపనకు బీజం వేసిందని, నేడు బిసి రాజ్యాధికారం కోసం ఈశ్వర చారి బలిదానం వృధా కాకూడదని బిసి రాజ్యాధికార స్థాపన సాధించినప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. బీసీ లకు న్యాయం జరగదని బీసీల కోసం పోరాడుతున్న ఏకైక నాయకుడు తీన్మార్ మల్లన్న ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని, మల్లన్నతో తన బాధను పంచుకోవడానికి చివరిసారిగా




వెళ్లాడని అన్నారు. అగ్రవర్ణాల పెత్తందారి వ్యవస్థ జీర్ణించుకోలేక ఇంకా ఏ ఒక్క బిసి ప్రజలు అసువులు బారకుండ బిసి రాజ్యాధికార స్థాపనకు నడుంబిగించి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కాషా గౌడ్, కళ్లెం రాజు, సామల వెంకటేశం, మహమ్మద్ పసివుద్దీన్ ,సయ్యద్ జావిద్ ,కామ్ లే బాలాజీ, సునీల్, రాజేందర్, శ్రీకాంత్ ,రమేష్, ఆర్ .చందు ,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ప్రచారం

### అభ్యర్థి జీరి గారి రాజు

**రామారెడ్డి డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి కేంద్రంలో 1వార్డ్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి గిరిగారి రాజు వినూత్న రీతిలో తనదైన శైలిలో ప్రజలను ఆకట్టుకునే విధంగా మృదుస్వభావంతో సైకిల్ పై గ్యాస్ స్టవ్ గుర్తును బిగించి ప్రచారంలో కొత్తదనాన్ని సృష్టించడం తో ప్రజలలో వినూత్న ఆదరణ లభిస్తుంది. తాను మాట్లాడుతూ అహర్నిశలు గ్రామాభివృద్ధి కొరకు గాని వార్డు అభివృద్ధి కొరకు గాని 24 గంటలు సేవ చేయడానికి ముందుకు వచ్చానని అదేవిధంగా గత 25 సంవత్సరాల నుండి కట్టుబడి ఒకే పార్టీకి సేవ చేసిన సిద్ధాంతం కలిగి ఉన్న వ్యక్తిని కనుక వార్డు సభ్యులు ఈ విషయంపై స్పందించి మంచి ఆదరణతో మీ అమూల్యమైన ఓటును గ్యాస్ స్టవ్ పై వేసి గెలిపించగలరని జిరిగారి రాజు కోవడం జరిగింది.




# గాంధారిలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి



**గాంధారి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి)**

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గాంధారి మండల కేంద్రం లో శనివారం పీసీఎస్ అధ్యక్షులు, ఎన్ డీ సీ సీబీ %డ% ఐ డి సి ఎం ఎస్ డైరెక్టర్ పెద్దబూరి సాయికుమార్, మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్ కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం, విద్యా ప్రాధాన్యత, మరియు పేదల అభ్యున్నతికి అంబేద్కర్ చూపించిన మార్గం దేశానికి దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. గ్రామాభివృద్ధి, సామాజిక న్యాయం పరిరక్షణలో అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరించే దిశగా కృషి కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 69వ వర్ధంతి





**రామారెడ్డి డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి)**

ఉప్పల్ వాయి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత న్యాయ శాఖ మంత్రి స్వతంత్ర సమరయోధులు బడుగు బలహీన వర్గాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించబడినది. అన్నగారిన వర్గాలకు పాటుపడిన మహానేత రాజ్యాధికారం తగ్గాలని మహానేతకు 69 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కార్యదర్శి కోతోల్లా యాదగిరి, మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు గురజాల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ కోతోల్లా గంగారం, అరవింద్ గౌడ్, పల్లె నర్సింలు, తెరాస గ్రామ కమిటీ అధ్యక్షులు, పాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వసంత రెడ్డి అంబేద్కర్ సంఘ నాయకులు కోతోల్లా సూరంపల్లి, శంకర్, సంకి యాదగిరి, బివిఎం బత్తుల ప్రసన్నకుమార్, మాజీ ఎంపీటీసీ రాజేందర్, కుమ్మరి నవీన్, సాయికుమార్, శంకర్, రాజేశ్వర్ రెడ్డి, ఆకుల నరసయ్య,సూరంపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ (సైనికులు) ఓటర్లు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలి

### ఎంపీడీఓ తాహెరా బేగం



**ఎల్లారెడ్డి, డిసెంబర్-6(ప్రజా జ్యోతి)**

ఈ నెల 14వ తేదిన రెండో విడత సాధారణ ఎన్నికల్లో ఎల్లారెడ్డి మండలంలోని 31 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న 32 మంది సర్వీస్ (సైనిక) ఓటర్లు, సర్పంచ్ ఎన్నికల్లో తమ ఓటు వేయడానికి నేడు సాయంత్రంలోగా ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని ఎంపీడీఓ తహెరా బేగం కోరారు. సర్వీస్ ఓటర్ల కుటుంబ సభ్యులు ఎంపీడీఓ కార్యాలయంకు వచ్చి మీ కుమారుడు ఎక్కడ ఉద్యోగం చేస్తున్నారు, వారి చిరునామాను తెలియజేయాలని ఆమె కోరారు. విలేఖరుల సమావేశంలో ఎంపిఓ అతినారపు ప్రకాష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ కు ఘనంగా వర్ధంతి

**రామారెడ్డి డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి భారత రాజ్యాంగ నిర్మాత,అపార విజ్ఞాన సంపన్నుడు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ రూపశిల్పి కర్త, బానిసత్వం అంటరానితనం పారదోలడానికి పోరాటమే జీవితంగా మార్చుకున్న త్యాగశీలి, భారతరత్న డా. బాబాసాహెబ్ భీం రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులు. అర్పించిన జంగం లింగం, అబ్బ లింగం తదితరులు పాల్గొన్నారు.



# నాగిరెడ్డిపేట్‌లో ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం



పల్లెగూడాతండా సర్పంచ్ పార్వతి



ఆచాయిపల్లి సర్పంచ్ బెస్త సాయిలు

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్06(ప్రజాజ్యోతి):**
గ్రామ పంచాయతీ ఎన్నికల రెండవ విడతలో భాగంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని 6 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయినట్లు డిఎల్పీవో సురేందర్ తెలిపారు.మండలంలో 27 సర్పంచ్,232 వార్డులకు గాను డిసెంబర్ 14న ఎన్నికలు జరగనుండగా,అధికారులు డిసెంబర్ 02వరకు నామినేషన్లు స్వీకరించారు.శనివారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తవ్వడంతో ఆరు సర్పంచ్ స్థానాలతో పాటు103 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.

**5 స్థానాల్లో సర్పంచ్ తో పాటు వార్డులు ఏకగ్రీవం**

మండలంలోని అక్కంపల్లి,వెంకంపల్లి,అచ్చయిపల్లి,పల్లెబొగుడ తండా,మాసాని పల్లి గ్రామాల సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు మెంబర్లు అందరు ఏకగ్రీవం అయ్యాయని,నాగిరెడ్డిపేట్ గ్రామంలో సర్పంచ్ తో పాటు 05 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి.దింతో 21 గ్రామపంచాయితీలో సర్పంచ్ స్థానాలకు,129 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.70 మంది సర్పంచ్ అభ్యర్థులు,282 మంది వార్డు అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.దింతో 22 గ్రామపంచాయితీలో ఎన్నికలు జరగనున్నాయి.ఏకగ్రీవ గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని ఆయన తెలిపారు.

లిలిలిలిలిలిలిలిలిలిలి
ఏకగ్రీవమైన సర్పంచ్ అభ్యర్థులు
లిలిలిలిలిలిలిలిలిలి

అక్కంపల్లి సర్పంచ్ గా గుండారం వెంకాగౌడ్,వెంకంపల్లి -చిలుకూరి జ్యోతి,అచ్చయిపల్లి -బెస్త సాయిలు,పల్లెబొగుడ తండా-ధనావత్ పార్వతీబాయి ,మాసానిపల్లి-పెద్దపట్లోళ్ల సునంద,నాగిరెడ్డిపేట్-మన్నే వెంకటి గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.






నాగిరెడ్డిపేట సర్పంచ్ మన్నే వెంకటి



వెంకంపల్లి సర్పంచ్ చిలుకూరి జ్యోతి



అక్కంపల్లి సర్పంచ్ వెంకాగౌడ్



మాసానిపల్లి సర్పంచ్ సునంద

## మతు సంగం, లొంక తాండ రెండు గ్రామాల్లో సర్పంచ్-ఉపసర్పంచ్ ఏకగ్రీవ ఎన్నికలు





**గాంధారి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని మాతుసంగెం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా మాధోజీ వందన బాల్వంత్‌రావును గ్రామ ప్రజలు శనివారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాభివృద్ధిలో పార్టీ భేదాలు లేకుండా అందరూ ఒకే అభిప్రాయంతో నిలబడ్డారని గ్రామ పెద్దలు తెలిపారు.అదే విధంగా లొంక తాండ గ్రామపంచాయతీ లో కూడా సర్పంచ్‌గా సురేందర్, ఉపసర్పంచ్‌గా అశ్విని బల్‌సింగ్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్‌తోపాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామాల్లో ప్రజల ఐక్యతతో జరిగిన ఈ ఏకగ్రీవ ఎన్నికలు స్థానిక స్వపరిపాలన బలోపేతానికి దోహదం చేస్తాయని మండలంలోని ప్రజా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

## ప్రచారంలో జోరు

### అభ్యర్థి ధోకి లచ్చయ్య



**రామారెడ్డి డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రం ఇస్సన్నపల్లి సర్పంచ్ అభ్యర్థి వాడి వేడిగా ప్రచారం లో ముమ్మరంగా ముందుకు సాగుతున్న దోకి లచ్చయ్య కత్తెర గుర్తు కు అన్ని వర్గాల ప్రజలు ప్రచారంలో పాల్గొని అభ్యర్థి తరపున ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా అభ్యర్థి యొక్క మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## కాలబైరవ దేవాలయ పరిశీలన

**రామారెడ్డి డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి)**
శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం ఇస్సన్నపల్లి- రామారెడ్డి లో దక్షిణ కాశీగా పిలువబడుతు ఉన్న కాలభైరవ దేవస్థానం యొక్క లీజులు భూముల వివరములు కమిషనర్ కార్యాలయం వరంగల్ జోన్ వారీ పర్యవేక్షకులు మరియు జూనియర్ అసిస్టెంట్ దేవస్థానంలోకి విచ్చేసి పరిశీలించారు.ఈ యొక్క కార్యక్రమంలో పరిశీలకులు దేవాదాయ శాఖ నిజామాబాద్ వారు పాల్గొన్నారు.



## సెల్ టవర్ ఎక్కిన యువకుడు

**ఎల్లారెడ్డి, డిసెంబర్ -6 (ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపనతో పవన్ అనే యువకుడు బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సెల్ టవర్ ఎక్కాడు. ఈ సంఘటన స్థానికంగా సంచలనం రేపింది. టవర్ ఎక్కిన విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పవన్తో ఫోన్ ద్వారా మాట్లాడి అతడికి శాంతింప చేసి ప్రాణాలతో కాపాడారు. సుమారు గంటపాటు జరిగిన ప్రయత్నాలు అనంతరం పవను సురక్షితంగా టవర్ పైనుంచి కిందికి దించారు. పవన్ కు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గత ఆరు నెలలుగా భార్య కాపురానికి రావడం లేదని దీంతో తీవ్ర మానసిక ఆవేదనకు గురయ్యానని పవన్ పోలీసుల ఎదుట అన్నాడు. జీవితంపై విరక్తి చెంది ఇలాంటి నిర్ణయం తీసుకున్నానని ఆయన తెలిపాడు. పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించే పవన్ కు కౌన్సిలింగ్ అందించడంతోపాటు అవసరమైన సాయం చేస్తామని హామీ ఇచ్చారు.



## గాంధారి మండలంలో 16 గ్రామాల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ -వార్డు సభ్యుల ఏకగ్రీవ ఎన్నికలు




**గాంధారి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మండల ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు. ప్రజలు సమిష్టిగా తీసుకున్న ఈ నిర్ణయం గ్రామస్థుల ఐక్యతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ఏకగ్రీవంగా ఎన్నికలు పూర్తయిన గ్రామాలు- చెన్నపూర్, దుర్గం, గుడివేనుక తాండ, గోల్లడి తాండ, హేమ్లా నాయక్ తాండ, కాయితీ తాండ, లొంక తాండ, మాతుసంగెం, మేడిపల్లి, నేరల్ తాండ, పర్మల్ల తాండ, పిస్కిల్ గుట్ట తాండ, రాంపూర్ గడ్డ, సోమారం, సోమ్లు నాయక్ తాండ, తిప్పారం తాండ.గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు ఏకమై అభ్యర్థులను సమర్థించడం ప్రజాస్వామ్యంలో ఆరోగ్యకరమైన పరిణామమని ఎంపీడీవో రాజేశ్వర్ అభినందించారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తా.





## సర్పంచ్ అభ్యర్థి పరిగే సాయిలు

**బోధన్ డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి)**

గత పది సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధి కుంటుపడిందని వచ్చే అయిదు సంవత్సరాలకు సర్పంచ్ గా ఎన్నుకుంటే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి పరిగే సాయిలు అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ అభ్యర్థి పరిగే సాయిలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గా పోటీ చేస్తున్నా తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామాన్ని పాలించిన సర్పంచ్ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అవినీతికి పాల్పడుతూ అందినకాడికి దోచుకొని అక్రమంగా సంపాదించడాని ఆరోపించారు. గుంట భూమి లేనోడు సర్పంచ్ గా పాలించిన అనంతరం పది ఎకరాల భూమి సంపాదించి సుమారు 80 లక్షలతో ఇంటి నిర్మాణం చేపట్టి నిస్వార్థంగా ప్రజా సేవ చేస్తున్న నాపై అసత్య ప్రచారాలు చేయడం సరైనది కాదని మండిపడ్డారు. మరోసారి నాపై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గ్రామ ప్రజలు ఒక్కసారి అవకాశమిస్తే ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శగ్రామము తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని,ఎప్పుడు ఏ సమస్య వచ్చినా, ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. గ్రామంలో రోడ్లు,డ్రైనేజిల నిర్మాణం చేపడుతానని,రెవెన్యూ, ఇరిగేషన్,కరెంట్ సమస్య, తాగు నీటి సమస్య పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు కత్తెర గుర్తుకే ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## గెలిపిస్తే గౌరవ వేతనం గ్రామభివృద్ధికే

### సర్పంచ్ అభ్యర్థి ధనురి నర్సవ్వ



**రెంజల్, డిసెంబర్ 06( ప్రజాజ్యోతి ) :**

సర్పంచ్ గా గెలిపిస్తే గౌరవ వేతనం గ్రామ అభివృద్ధికి కేటాయిస్తానని దూపల్లి సర్పంచ్ అభ్యర్థి దానూరి నర్సవ్వ అన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని దూపల్లి గ్రామంలోసర్పంచ్ అభ్యర్థి దానూరి నర్సవ్వ గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామానికి తమకు తోచినంత ఏదో రకంగా సహాయ,సౌకర్యాలు, సేవా కార్యక్రమలు చేస్తున్నానని గ్రామ ప్రజలకు గుర్తు చేస్తూ గ్రామ ప్రజలు తమకు ఒకసారి అవకాశం ఇస్తే గ్రామంలో గల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు లింగం, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ మండలంలో ఏకగ్రీవాల సునామీ



## ఆరు గ్రామపంచాయతీలు రెండోసారి ఏకగ్రీవం రాజకీయ వాతావరణంలో హర్షం

**నిజాంబాద్ రూరల్: డిసెంబర్, 6 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం మరోసారి ఏకగ్రీవాల దిశగా రాజకీయ చైతన్యాన్ని చాటుకుంది. మండలంలోని ఆరు గ్రామపంచాయతీలలో ఒక్కో నామినేషన్ మాత్రమే రావడంతో సర్పంచ్, వార్డ్ మెంబర్ స్థానాలు ఎలాంటి పోటీ లేకుండానే ఖరారయ్యాయి. ముఖ్యంగా ఇవి వరుసగా రెండోసారి ఏకగ్రీవం కావడం మండల రాజకీయాల్లో కొత్త రికార్డుగా నిలిచింది.

స్థానిక ప్రజలు, పెద్దలు, గ్రామ సంఘాల మధ్య జరిగిన చర్చలు, సయోధ్యతో %–% "గ్రామ అభివృద్ధి %–% రాజకీయ మైత్రి" అనే సందేశం స్పష్టమైంది. ఎన్నికల హడావుడి లేకుండా, పార్టీ వివాదాలు లేకుండా గ్రామాలు ఏకాభిప్రాయానికి రావడం పట్ల జిల్లా స్థాయి నాయకత్వం కూడా ప్రశంసలు కురిపిస్తోంది.

**ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలు అభ్యర్థులు గ్రామం ఏకగ్రీ సర్పంచ్ అభ్యర్థి**

| | | |
|---|---|---|
| గోప్య తాండ- | బుఖ్య మంజుల | |
| గోప్య నాయక్ తాండ | మాలవత్ సుభ,మెట్టు తాండ | కేతవత్ |
| తిరుపతి,నర్సింగ్ పల్లి | సుగుణ, | |
| సర్పంచ్ తాండా | కేతవత్ శోభ, | |
| అర్జిన్ తాండా | బాణావత్ బుజ్జి, | |

అభ్యర్థులు అందరూ గ్రామ పెద్దలకు, మహిళా సంఘాలకు, యువతకు కృతజ్ఞతలు తెలుపుతూ ు "గ్రామాభివృద్ధి కోసం సమష్టిగా పని చేస్తాం" అని హామీ ఇచ్చారు.గ్రామాల్లో పండుగ వాతావరణం

నామినేషన్లు ఒక్కటే రావడంతో గ్రామాల్లో పండుగలా సందడి నెలకొంది. డప్పులు, కర్రాటాలు, బజాలు, పూలదండలతో అభ్యర్థులను గ్రామస్తులు ఘనంగా స్వాగతించారు.

కొన్ని చోట్ల మహిళలు గ సర్పంచ్‌లకు పసుపు%–%కుంకుమలు పెట్టి శు భాకాంక్షలు తెలియజేశారు.

పిల్లలు కూడా సంతోషంతో "మన అక్క%–%మన అన్న సర్పంచ్ అయ్యారు" అని మిఠాయిలు పంచుకున్నారు.

**ఎందుకు వరుసగా రెండోసారి ఏకగ్రీవం?**

గ్రామాల్లో ఈ ప్రశాంతత వెనుక కొన్ని కీలక అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది:గ్రామ పెద్దలు, ప్రభుద్దులు ముందుగా చర్చలు జరపడం

పంచాయతీ అభివృద్ధిపై గ్రామస్థుల ఏకాభిప్రాయం

గత 5 ఏండ్లలో జరిగిన పనులు ప్రజలకు నమ్మకం కలిగించడం

ఎన్నికల వ్యయ భారం లేకుండా సయోధ్యకు ప్రాధాన్యం

**యువత కూడా ఏకగ్రీవాన్ని ప్రోత్సహించడం**

దీంతో గ్రామాలు రాజకీయ కోపాలు, విభేదాలకు దూరంగా ఉంటూ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చినట్టు స్పష్టమైంది.జిల్లా, మండల నాయకుల స్పందనజిల్లా నాయకులు అభినందిస్తూ ు"సిరికొండ మండలం మరలా ఏకతా శంఖారావం చేసింది. అభివృద్ధి%–%సమ్మతి%–%శాంతి అనే మూడు సూత్రాలకీ ఇక్కడి ప్రజలు ప్రాధాన్యం ఇచ్చారు. ఇది ఇతర మండలాలకు కూడా ఆదర్శం" అని వ్యాఖ్యానించారు.

అభివృద్ధికి నూతన దిశ

అభ్యర్థులు అధికారిక ప్రకటనలో ుశుద్ధి నీటి వసతి

రోడ్లు, ఎలక్ట్రిసిటీ మెరుగులు

వైద్య శిబిరాలు మహిళా సంఘాలకు ప్రోత్సాహం

యువతకు ఉపాధి కార్యక్రమాలు

లాంటివి ప్రాధాన్యతగా తీసుకుంటామని తెలిపారు.

**ఏకగ్రీవంతో మండలానికి ప్రత్యేక గుర్తింపు**

సిరికొండ మండలంలో ఒక్కసారే కాదు, వరుసగా రెండు ఎన్నికల్లో ఆరు గ్రామాలు ఏకగ్రీవం కావడం అరుదైన విషయం.ఈ విజయంతో మండలం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించింది

## ఈశ్వర చారికి బీసీ జేఏసి ఘన నివాళి

**బోధన్, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి)**

బీసీ రిజర్వేషన్ల కోసం ఆత్మబలిదానం చేసిన సాయి ఈశ్వర చారి కి బీసీ %జీూజ% ఆధ్వర్యంలో శనివారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘాల ప్రతినిధులు, సామాజిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల కన్వీనర్ గాండ్ల రవీందర్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారోజు సుధాకర్ చారి మాట్లాడుతూ 'స్వార్థ రాజకీయాల బలిపీఠంపై మరొక విశ్వకర్మ ముద్దుబిడ్డ ఆత్మాహుతి అయ్యాడని అన్నారు.బీసీ రిజర్వేషన్ల సాధన కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి యొక్క ఆత్మత్యాగం వృథా కాదని అన్నారు.

మోసపూరితమైన, అబద్ధాలతో నిండిన ప్రభుత్వాల రాజకీయ కుట్రలను బీసీ సంఘాలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.బీసీ సంఘాల ఐక్యత వర్ధిల్లాలని నాయకులు ఆకాంక్షించారు. "జోహార్ ఈశ్వర చారి ు జై బీసీ, జై జై బీసీ" అనే నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో గుమ్ముల అశోక్ రెడ్డి, మసుల శ్రీనివాస్, గోపి కిషన్, రవిశంకర్ గౌడ్, శంకర్ గౌడ్, హన్మండ్లు చారి, శేఖర్, జిమ్ శ్రీను, ఆశోక్ చారి, ఉదయ్, కస్ప లింగం, సాగర్ గౌడ్ తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## పదవ తరగతి విద్యార్థి కనబడుటలేదని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 6 (ప్రజా జ్యోతి)

మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ కుంట గ్రామానికి చెందిన భాగవత్ కార్తీక్ (16) బూర్గం ప్రభుత్వ స్కూల్లో పదవ తరగతి చదువుకుంటున్నాడు నిన్నటి రోజు శుక్రవారం ఉదయం భాగవత కార్తీక్ స్కూల్ కి వెళ్లి సాయంత్రం ఇంటికి రాలేదని అతని తండ్రి భగవత్ సురేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జెడ్ సుస్మిత తెలిపారు. తప్పిపోయిన బాలుడు గురించి ఎవరికైనా ఆచూకీ తెలిసినచో వారు సమీప పోలీస్ స్టేషన్ కు లేదా మోపాల్ పోలీసులకు లేదా మోపాల్ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని ఎస్సై జెడ్ సుస్మిత తెలిపారు

